CoverageReport: TCS IT Wiz – Bangalore Edition

**Publication:** Andhra Jyoti
**Date:** 08/08/2014
**Edition:** Bangalore
**Page No:** 3
**Headline:** Winners of TCS IT WIZ

# టీసీఎస్ ఐటీ విజ్ విజేత సెయింట్ పాల్ జట్టు



ట్రోఫీ అందుకుంటున్న సెయింట్‌పాల్ జట్టు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు : టీసీఎస్ ఐటీ విజ్ 2014 పోటీలు స్థానిక చౌడయ్య స్మారక భవనంలో గురువారం ఉత్సాహ భరితంగా జరిగాయి. నగరం నలుమూలల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన 1100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోరు ఫైనల్స్‌లో ఆరుజట్లు పాల్గొనగా సెయింట్ పాల్, ఆంగ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు హరికిరణ్ సిద్ధార్థ శ్రీవాత్సవ టైటిల్‌ను గెలుచుకున్నారు. వీరు కుమరన్ చిల్డ్రన్స్ జట్టును ఓడించారు. విజేత జట్టుకు ఐపాడ్‌లతో పాటు రన్నరప్స్‌కు ఫైనల్ వరకు ప్రవేశించిన జట్లకు రకరకాల బహుమతులను క్రికెటర్ ఎల్‌కే రాహుల్ అందజేశారు. టీసీఎస్ బెంగళూరు ఉపాధ్యక్షుడు నాగరాజ, ఇజారితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.